


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 9 అక్టోబర్ 2025

పేజీలు 8






## చదువుకు పంపిస్తే కన్ను పోగొట్టారు

-ఫీజు కట్టనందుకు విద్యార్థిపై రాయితో దాడి

-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రుషి వాటిక గురుకులం యాజమాన్యం


-నిందితులను అరెస్టు చేయాలి

-డిజిపి, హెూం సెక్రటరీ, హెూంమంత్రికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు

-మీడియా సమావేశంలో విద్యార్థి తండ్రి అమరనాథరెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేయాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ విద్యార్థినిపై రాయితో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం రాయచోటి నియోజక వర్గం లక్కిరెడ్డిపల్లె మండలం కోణంపేట గ్రామ పంచాయతి కలాడివాండ్ల పల్లెకు చెందిన  కొండా అమరనాథరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా కుమారుడు కొండా శేషాద్రి రెడ్డి బి.కొత్తకోట మండల పరిధిలోని గట్టు గ్రామంలో ఉన్న శ్రీవేదవ్యాస భారతిట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుషివాటిక గురుకులంలో గత మూడు సంవత్సరాల మిగతా 2లో

## పర్మిట్ లేకున్నా... పబ్లిక్ గానే..



-వైన్ షాపుల వద్దే బహిరంగంగా మద్యం తాగుతున్న వైనం

-పర్మిట్ లేకున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ

- మద్యం మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ..

ఒంటిమిట్ట,మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రైవేట్ మద్యం దుకాణాలను టెండర్ల రూపంలో కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. అప్పటి నుంచి మద్యం ప్రియులకు వారికి నచ్చిన మద్యాన్ని తాగే స్వతంత్రం వచ్చింది. ఐతే...ప్రభుత్వం మద్యం దుకాణాలకు పర్మిట్ రూములకు అనుమతులు ఇవ్వలేదు. దీంతో మద్యం దుకాణదారులు వారి ఇష్టానుసారంగా మందు బాబులను మద్యం దుకాణం వద్దే మద్యాన్ని సేవించేందుకు సహకరిస్తున్నారు. దీని కారణంగా రోజు మద్యం దుకాణాల వద్ద మందు బాబులు ఘర్షణలు పడుతూ గాయాలపాలు అవుతున్నారు. మిగతా 2లో

## గ్రామీణ సంత సంగతి ఏంటి సారూ?

-శిలాఫలకాలకేనా ఈ సంత

-రైతులకు పనికిరాదా

-హంగామా తప్ప ఆచరణ లేదా

చిట్వేలి, మేజర్ న్యూస్: రైతులకు ఆశ కల్పించి గ్రామీణ రైతు సంత ఏర్పాటు చేస్తున్నామని చెప్పి హంగామా చేసినారు. అప్పటినుండి ఇప్పటిదాకా గ్రామీణ సంత మాటే లేకపోయిందని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు సారు అంటూ మిగతా 2లో




## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

-బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కు అందించిన చమర్తి

రాజంపేట,మేజర్ న్యూస్: రాష్ట్రంలో బాధిత కుటుంబాలకు అండగా కుటుంబ ప్రభుత్వం ఉంటుందని, ప్రతి ఒక్కరికి ఆపద సమయంలో ఆదుకునేలా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మిగతా 2లో





## కల్తీ మద్యం వెనుక బడా బాబులు ఎవ్వరు?

◆ పవన్ వాయిస్ మూగపోయింది

◆ పెద్దిరెడ్డిపై కక్ష్యతో మిధున్ రెడ్డిని జైలుకు పంపారు

◆ కల్తీ మద్యంతో ప్రజలను చంపే ప్రయత్నం

◆ సూపర్ సిక్స్‌గాలికి వదిలేశారు ◆ జగనన్న దళితఫోర్స్ సిద్ధం

◆మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : కల్తీ మద్యం వెనుక ఉన్న బడా బాబులు ఎవ్వరో నిగ్గు తేల్చాలని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుభాకర్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మిగతా 2లో

## కాణిపాకం పవిత్రతను మరింత పెంచేలా కృషి చేస్తాం

-టిడిపి పెద్దలకు ధన్యవాదాలు

-భగవంతుని సేవ కల్పించడం అదృష్టం

-దేవరకొండ భానుమూర్తి శర్మ

రాజంపేట, మేజర్ న్యూస్: కాణిపాకం  దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ లో సభ్యురాలుగా దేవరకొండ సంధ్యారాణికి అవకాశం కల్పించడం పట్ల దేవరకొండ భానుమూర్తి శర్మ టిడిపి పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా  చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు, మిగతా 2లో



## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**నందు బాధిత కుటుంబం రాజంపేటకు చెందిన బోనగిరి చెంగల్ రాయుడుకు ఐదు లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కును రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన ఉండాలని, ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపితే బాధితులకు భరోసా లభిస్తుందని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నధి ద్వారా లక్షలాదిమంది భరోసా పొందుతున్నారని ఆయన తెలియజేశారు.

## కాణిపాకం పవిత్రతను మరింత పెంచేలా కృషి చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకు కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు దేవరకొండ భానుమూర్తి శర్మ, సంధ్యారాణి ధన్యవాదాలు తెలియజేశారు.కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా రాజంపేట మండలం,ఆకేపాడు గ్రామానికి చెందిన దేవరకొండ భానుమూర్తి శర్మ సతీమణి సంధ్యారాణిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఈ సందర్భంగా సంధ్యారాణి, భానుమూర్తి శర్మలు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో దేవస్థానం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని శ్రీమతి సంధ్యారాణి తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,మంత్రి నారా లోకేష్ బాబు కి,ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి,నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మెహన్ రాజు కి మరియు కూటమి నాయకులకు శ్రీమతి సంధ్యారాణి,భానుమూర్తి శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కల్తీ మద్యం వెనుక బడా బాబులు ఎవ్వరు?

**(మొదటి పేజీ తరువాయి)**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును గద్దె దించడమే మా ప్రధాన అజెండా అని తెలిపారు. చంద్రబాబుకు మాల, మాదిగలు బద్ద శత్రువులు అని గుర్తు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిపై ఉన్న కక్ష్యతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని జైలు పాలు చేశారన్నారు. తంబళ్లపల్లె నియోజక వర్గంలో కల్తీ మద్యం తయారీ ఓనర్ ఎవ్వరు అన్నది తెలిపారన్నారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న దొంగలు ఎవ్వరు తేల్చాలన్నారు. కల్తీ మద్యం సరఫరా చేసి ప్రజలను చంపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామని చెప్పి ప్రస్తుతం కల్తీ మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బాబు సిండికేట్ నడుస్తుందన్నారు.అదే విధంగా సూపర్ సిక్స్ గాలికి వదిలేశారనీ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఏ పథకాలు ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలో జగనన్న దళితఫోర్స్ సిద్ధం అవుతుందని తెలిపారు. ఈ దళిత ఫోర్స్ చంద్రబాబును గద్దె దించేంత వరకు ఏ త్యాగానికి అయిన సిద్ధం అన్నారు. అంతే కాకుండా ఆత్మాహుతి దాడులకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు రాజధానిలో దళిత భూములు లాక్కొని దళిత వ్యతిరేకి అని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత జగన్ ప్రభత్వం 15 మెడికల్ కాలేజ్ లు తీసుకొని వచ్చి వాటికి అన్ని అనుమతులు, నిధులు తీసుకొని వచ్చి వాటిలో 5 మెడికల్ కాలేజ్ లు పూర్తి చేసినట్లు తెలిపారు. అటువంటి మెడికల్ కాలేజ్ లను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం చాలా దారుణం అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఆర్టీసిని కూడా ప్రైవేట్ పరం చేసిన అశ్చర్యపోనవసరం లేదన్నారు. త్వరలో జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లె మెడికల్ కాలేజ్ ని సందర్శించడం జరుగుతుందని గుర్తు చేశారు. అదే విధంగా మద్యం ఏరులై పారుతుందన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు బెల్టు షాపులు నడుస్తున్నాయని తెలిపారు. మద్యాన్ని కుటీర పరిశ్రమలాగా ఏర్పాటు చేసుకుని కల్తీ మద్యాని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తున్నారని తెలిపారు. తెలుగు దేశం పెద్దలు, మంత్రులు, ఇన్చార్జీలు కల్తీ మద్యం ద్వారా దోపిడి పక్రియకు తెరలేపారన్నారు. అదే విధంగా పవన్ వాయిస్ మూగపోయిందన్నారు. ప్రజా సమస్యలపై పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఆక్రమ మద్యం, అక్రమ ఇసుక, మట్టి మాఫియా గురించి జగన్ మోహన్ రెడ్డి నిలదీస్తారని అసెంబ్లీకి రానివ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత ఇసుక ద్వారా సంవత్సరానికి రూ.700 నుంచి రూ.80 0 కోట్లు ఆదాయం వచ్చేదని ప్రస్తుతం బాబు ప్రభుత్వంలో నయా పైసా కూడా ఆదయం రాలేదన్నారు. సానిపాయ ఇసుక రీచ్ నుంచి తెలుగు దేశం పార్టీ బడా బాబులు దోచుకుంటు న్నారని ఆరోపించారు. ప్రతి నెల రూ. 1.50 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. ఈ ఆదాయంలో ప్రభుత్వ పెద్దలకు సగభాగం, మంత్రులకు కొంచం, అధికారులకు కొంచం పంచుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై ఎవ్వరైనా ప్రశ్నిస్తే వారిపై ఆక్రమ కేసులు బనాయించడం జరుగుతుందన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో కోర్టులు, చట్టాలు లేవన్నారు. ప్రస్తుతం దుతరాష్ట్ర పాలన సాగుతుందన్నారు. ఈ పాలనపై వైసిపి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## చదువుకు పంపిస్తే కన్ను పొగొట్టారు



**(మొదటి పేజీ తరువాయి)**నుంచి విద్యను అభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే గత నెల 7వ తేదీన గురుకుల యాజమాన్యానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నాకుమారుడు శేషాద్రి రెడ్డిపై రాయి విసరడంతో కుడి కన్నుకు తీవ్ర గాయం అయిందన్నారు. చెల్లించాల్సిన ఫీజు ఆలస్యం అయినందుకు ఈ విధంగా రాయితో కొట్టాడని ఆరోపించారు. కన్నుకు గాయం కావడంతో నా కుమారుడు సృహా తప్పిపోయాడని తెలిపారు. కన్ను నుంచి రక్తం కారుతున్నా అక్కడ ఉన్న యాజమాన్యం కానీ, సిబ్బంది కానీ డాక్టర్‌కు చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అనంతరం నాకు ఫోన్‌చేసి మీ కుమారునికి కంటికి గాయం అయింది తిరుపతిలోని అరవింద కంటి ఆసుపత్రికి తీసుకొని వస్తున్నామని మీరు కూడా వెంటనే రావాలని ఆచార్య రాకేష్ అనే వ్యక్తి సమాచారం ఇచ్చారని తెలిపారు. ఎమి జరిగింది అని అడిగితే సరైన సమాదానం చెప్పలేదన్నారు. నేను ఆసుపత్రికి వెళ్లడంతో ఆక్కడి వైద్యులు నా కుమారుడికి ప్రాథమిక చికిత్స చేసి ఆసుపత్రిలో అడ్మిట్ చేశారన్నారు. అనంతరం డాక్టర్లు పరీక్షించి కన్నుకు తీవ్రమైన గాయం అయింది వెంటనే ఆపరేషన్ చేయాలి లేకుంటే తీవ్ర ప్రమాదం జరుగుతుందని తెలిపారన్నారు. అనంతరం గురుకుల సిబ్బందికి ఏమి జరిగిందని అడిగితే పిల్లలు ఆడుకుంటూ ఉండగా కిందపడి గాయమైందని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారే కానీ వాస్తవాలు చెప్పలేదన్నారు. మరుసటి రోజు సోమవారం స్పెషలిస్ట్ డాక్టర్ వచ్చి నా కుమారుడి కన్ను ను పరీక్షించి స్కానింగ్ రిపోర్టు చూసి వెంటనే ఆపరేషన్ చేయాలి లేకుంటే మనిషికి ప్రమాదం అని చెప్పడంతో నేను ఆపరేషన్ చేయించానన్నారు. ఆపరేషన్ అనంతరం డాక్టర్ నీ కుమారుడికి ఇక కన్ను కనిపించదు అని చెప్పారన్నారు. వెంటనే గురుకులం సిబ్బంది ఎమి తెలియనట్టు అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. అనంతరం నా కుమారుడు శేషాద్రిని ఎమి జరిగిందని అడుగగా గురుకులంలో ఆదివారం ఉదయం ఆడుకొంటూ వుండగా గురుకుల బోధనేతర సిబ్బంది వెంకటేష్ రాయిని బలంగా విసరడంతో కుడి కన్నుకు గాయం అయినట్లు తెలిపారని తెలిపాడు. గురుకుల సిబ్బంది ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు నా కుమారుడు నాకు చెప్పారన్నారు. అనంతరం 10వ తేదీన వేదవ్యాస భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రుషివాటిక గురుకులానికి వెళ్లి వెంకటేష్ ను ప్రశ్నించడంతో అతను పొంతన లేని సమాధానం చెప్పారన్నారు. నా కుమారుడిని ఎందుకు రాయితో కొట్టవలసి వచ్చిందని గట్టిగా అడగడంతో మేము గురుకులానికి సెలవులు ఇస్తున్నాము, మీకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని నన్ను కూడా బెదిరించారని తెలిపారు. మీరు మా గురుకులం గురించి గానీ, మా గురించి గానీ ఎక్కడైనా తప్పుడు ప్రచారం చేస్తే మిమ్మల్ని చంపేస్తానని బెదిరించారన్నారు. అనంతరం 14వ తేదిన బి.కొత్తకోట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. నా కుమారుడు శేషాద్రిరెడ్డి కన్ను పోవడానికి కారణం అయిన రిషివాటిక సిబ్బంది వెంకటేష్ ను, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వేదవ్యాస భారతి ట్రస్ట్ అద్వర్యంలో నిర్వహించే రిషి వాటిక గురుకుల యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బి.కొత్తకోట పోలీసులు గురుకులం యాజ మాన్యంతో కుమ్మక్కయి వెంకటేష్ పై నామ మాత్రం కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై డిజిపి, హెూంసెక్రటరీ, హెూంమంత్రికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసి నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కీ పిర్యాదు చేసినట్లు తెలిపారు.

### విద్యార్థి తల్లిదండ్రులను విచారించిన మదనపల్లె సిఐ...

లక్కిరెడ్డిపల్లి మండలం కోణంపేట గ్రామ పంచాయతీ కళాడివాండ్లపల్లి చెందిన శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి గత మాసంలో కంటి చూపు కోల్పోయిన కేసులో సోమవారం మదనపల్లి 2వ పట్టణ సిఐ రాజారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో విచారించారు. వివరాలు నమోదు చేసుకుని వెళ్లారు. అనంతరం మదనపల్లె నుండి వచ్చిన మరో సిఐ గోపాల్ రెడ్డి కాలాడివాండ్లపల్లెకు వచ్చి విద్యార్థి శేషాద్రి రెడ్డిని ఇంట్లో నుండి బయటికి బలవంతంగా లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా విద్యార్థి శేషాద్రి రెడ్డి భయంతో కుప్పకూలి పోయాడు. విచారణ పేరుతో విద్యార్థి శేషాద్రిరెడ్డిపై బలవంతం చేస్తున్న సిఐ గోపాల్ రెడ్డిని స్థానికులు వీడియోలు తీయడంతో చాటు మాటుగా డెస్సు మార్చుకుని అక్కడనుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. నా కుమారునికి జరిగిన అన్యాయం పై న్యాయ పోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇప్పటికైనా జిల విద్యాశాఖ అధికారులు, జిల్లా ఎస్పీ నిందితులను అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి చేస్తున్నారు.



## గ్రామీణ సంత సంగతి ఏంటి సారూ?



**(మొదటి పేజీ తరువాయి)** రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాబార్డ్ వారి నిధులతో ఏర్పాటు చేసిన గ్రామీణ రైతు సొంత భవనం ముళ్ళ పొదలతో ఎందుకు పనికి రాకుండా పోతుందేమోనన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. 20 గదులు రోజుకు ఒక గదికి 50 రూపాయలు రుసుము చెల్లించిన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గ్రామీణ రైతు సంత ఏర్పాట్లు యొక్క ముఖ్య ఉద్దేశం చిన్న సన్న కారు రైతులకు ఆకుకూరలు, కాయగూరలు అమ్ముకునే వారికి సొంతంగా వారి పొలాల్లో పండించిన పంట గ్రామీణ రైతు సంత వద్దకు తెచ్చి ప్రజలకు విక్రయించుకుని రైతుకు వినియోగం ఉండేలా ఈ భవనం ఏర్పాటు జరిగింది. సంవత్సరాలు గడిచిపోయాయి అప్పటి నిర్మాణం చేపట్టిన ప్రభుత్వాలు మారిపోయిన రైతు సంత మాత్రం ఏర్పాటు కాలేదు. కోడి మాంసం యాట మాంసం చాపలు వంటి వృత్తుల వారికి కూడా అక్కడ ప్రదేశం చాలా బాగుంటుంది. గ్రామీణ రైతు సంతకు రావాలన్నా ప్రజలు అహల్లాదకరమైన వాతావరణం అక్కడ ఉండడంతో నాణ్యమైన కూరగాయలు రైతులు ఏర్పాటు చేస్తే ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించిన అది జరగకపోవడం రైతులకు నిరాశ మిగిలింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు గ్రామీణ రైతు సంత ఏర్పాటు పై ఇప్పుడున్న పరిస్థితులు రైతులు పడుతున్న ఇబ్బందులు అటువంటి వారిపై దృష్టి పెట్టి స్వయంగా రైతులే అమ్ముకునే విధానంగా అక్కడ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని చిట్వేలి మండల ప్రజలు రైతులు కోరుకుంటున్నారు.

## పర్మిట్ లేకున్నా..పబ్లిక్ గానే..

**(మొదటి పేజీ తరువాయి)**గాయాల సంగతి దేవుడు ఎరుగు, మద్యం మత్తులో క్షణికావేశానా ప్రాణాలను తీస్తే ఎలా అని మండల ప్రజలు వాపోతున్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములకు అనుమతి లేకుంటే ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళా ఎక్సైజ్ శాఖ పోలీసులకు మద్య దుకాణాదారులు మామూళ్లు చెల్లించి పబ్బం గడుపుకుంటున్నారా అనే అనుమానాలు మండల ప్రజల్లో కలుగుతున్నాయి. పభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అనుముతులకు విరుద్ధంగా మద్యం దుకాణాలను నడుపుతున్న యాజమాన్లలో ఎక్సైజ్ శాఖ పోలీసులంటే భయం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. అలాంటి వారిపై ఎక్సైజ్ శాఖ వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై మద్యం దుకాణదారుల వద్ద మామూళ్లు వసూలు చేశారంటూ వస్తున్న ఆరోపణలు ప్రజలు నిజమేనని అనుకుంటున్నారు. అలాంటి ఆరోపణలలో నిజం లేకుంటే ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతులు ఉల్లంఘించిన మద్యం దుకాణదారులపై ఎక్సైజ్ శాఖ పోలీసులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రగతి దాత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు

– సంస్థ వ్యవస్థాపకులు,అధ్యక్షులు సుకుమార్ బాబు వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని ప్రగతి దాత స్వచ్ఛంద సంస్థచే పలు సేవాకార్యక్రమాలు నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకులు,అధ్యక్షులు సుకుమార్ బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాల్మీకుల ఆరాధ్య దైవం,రామాయణం సృష్టికర్త జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా డిగ్రీ కళాశాలకు సౌండ్ బాక్స్, వాలీబాల్స్ రెండు,ఒక నెట్టు,బసవ రాజా జూనియర్ కాలేజీకి మైక్ సెట్,సౌండ్ బాక్స్,వంద ప్లేట్లు,వంద గ్లాసులు,రెండు వాలీబాల్స్ మరియు బసవరాజ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు నాలుగు టెన్నికాయట్ రింగులు,వంద ప్లేట్లు,వంద గ్లాసులు,రెండు వాలీబాల్స్,ఒక క్రికెట్ కిట్టు, గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాలకు నాలుగు షటిల్ బ్యాట్స్,కాక్ బాక్స్,నాలుగు టెన్నికాయట్లు, ఒక నెట్టు ప్రగతి దాత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్అధ్యక్షులు సుకుమార్ బాబు అందజేశారు. భవిష్యత్తులోమాసంస్థసేవాకార్యక్రమాలను మరింత విస్తృతంచేస్తామనిఆయనస్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు సి.వి.రెడ్డి, మాధవరెడ్డి,ఏఎంసి చైర్మన్ సెమిపతి యాదవ్,



జనసేనచిన్న రాయల్, నరేష్,బిజెపి జగదీష్ రాజు ప్రగతితదాథసేవాసంస్థట్రెజరర్ కే. సులోచన, వాల్మీకి నాయ కులు అద్దాల నాగ రాజ,రాజశేఖర్, డాక్టర్ పి.శివ మాలమహానాడు స్టేట్ సెక్రెటరీ అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ నరసింహులు, సుమిత్ర రమణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బాబు, భరత్,భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైసిపి నాయకుడు రామాంజులు మృతి

– నివాళులర్పించిన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలం పొన్నిటిపాలెం పంచాయతీ,పనసమాకులపల్లె వైసీపీ నాయకులు రాజ్‌కుమార్ (రాజు) తండ్రి,వైసిపి నాయకులు ఆర్.రామాంజులు (68) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు.వైసిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పనసమాకుల పల్లికి వెళ్లి రామాంజులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమద్ మాట్లాడుతూ రామాంజులు వైయస్సార్సీపి బలోపేతానికి ఎంతో కృషి చేశారని,అటువంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రామాంజుల కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు.నిస్సార్ అహమ్మదుతోపాటు రఘునాథ్‌రెడ్డి,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జునరెడ్డి,శంకర్‌నాయక్,జబివుల్లా,రాజేష్,రఘు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నేతగా ప్రధాని మోదీ 25 సంవత్సరాల రికార్డ్

– ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నేతగా ప్రధాని మోదీ 25 సంవత్సరాల రికార్డు సృష్టించారు తొలిసారిగా గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్ర మోదీ గుజరాత్లో భూకంప సంక్షోభం తర్వాత కే శు బాయ్ పటేల్ రాజీనామాతో మోదీ కి అవకాశం దక్కింది గోద్ర అల్లర్ల కారణంగా సీఎం పదవికి రాజీనామా చేశారు అయితే బిజెపి జాతీయ వర్గం ఆమోదించలేదు. ఎన్నికల్లో గెలిచి రెండోసారి సీఎం అయ్యారు మూడోసారి సీఎం అయ్యారు వరుసగా నాలుగవసారి సీఎం అయ్యారు. భారతదేశ 14న ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రెండోసారి కూడా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు మూడోసారి కూడా ప్రధాని అయ్యారు. ఎప్పుడు ఓటమిని చవిచూడని ప్రధాని మోదీ 12 ఏళ్లకు పైగా ముఖ్యమంత్రిగా ఒక వెలుగు వెలిగారని ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు ఒక ప్రకటనలో అన్నారు.

## భక్తిశ్రద్ధలతో హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు వేడుకలు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు 17 వ సంవత్సర ఉరుసు ఉత్సవాలు దర్గా కమిటీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా ఆధ్వర్యంలో 6వ తేదీన దీపోత్సవం,7న భక్తిశ్రద్ధలతో గందోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.8 వ తేదీ బుధవారం ఉరుసు,ఖవాలీ పోటీలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఆశేష జన వాహిని మధ్య ఖవాలి పోటీలు నిర్వహించారు. పిల్లలు,పెద్దలు హిందూ ముస్లిం బేధం లేకుండా ఉరుసులో సందడి చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై నరసింహుడు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆర్యవైశ్య పౌర్ణమి వేళ అన్నవితరణ కార్యక్రమం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య పౌర్ణమిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం,స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు.ఈ సందర్భంగా అన్నవితరణ దాతలు మాట్లాడుతూ గత సంవ త్సరం కాలం నుండి ప్రతి పౌర్ణమికి పట్టణంలోని ప్రజలు,పేదలకు అన్నదానకార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు.అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తే అందరికీ శుభప్రదమన్నారు.ఈ అన్న వితరణ కార్యక్రమం మున్ముందు ప్రతి పౌర్ణమికి నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బింగిమల్లి జనార్దన్,కూన విజయకుమార్,నూజిల్ల రవి,పబ్బతి నాగరాజ్,పబ్బతి సీతాపతి పాల్గొన్నారు.

## చదువుతోపాటు జీఎస్టీ,ఆర్థిక అంశాలపై పట్టుసాధించాలి

– విద్యార్థినులకు ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సూచనలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు మానవ వనరులు అభివృద్ధి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు అనే అంశంపైన వకృత్వ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో 52 మంది విద్యార్థినులు పాల్గొన్నట్లు తెలిపారు.మానవ వనరుల అభివృద్ధి,డిజిటలైజేషన్ సాధికారికతపై అనేక ప్రసంగాలు విద్యార్థులు తమ పోటీలలో పేర్కొనడంజరిగిందన్నారు.మానవ వనరుల అభివృద్ధిద్వారాప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపవచ్చని డిజిటల్ సాధికారత ద్వారా అన్ని వర్గాల వారికి సేవలు సహాయ కార్యక్రమాలు వ్యక్తిగత అభివృద్ధి దేశ అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రకటించి వారికి బహుమతులను ప్రదానం చేయడం జరిగిందన్నారు.సెకండ్ హెచ్.ఈ.సి నుండి నాగమణి ప్రథమ బహుమతి సాధించగా,అస్మియా ఫస్ట్ సీఈసీ,శిరీష ఫస్ట్ ఎంపీసీల నుండి ద్వితీయ,తృతీయ బహుమతులను సాధించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ డిజిటల్ అసిస్టెంట్ నరేంద్ర హాజరై కార్యక్రమా సరళిని ఆన్లైన్ ద్వారా పంపడం జరిగిందన్నారు.భారత దేశము ప్రపంచంలో ఒక ఉన్నత స్థానాన్ని మానవ వనరుల అభివృద్ధి ద్వారా సాధించడం జరిగిందని,అన్ని రంగాలలో విప్లవాతకమైన అభివృద్ధి సాధించి ప్రపంచానికి దిక్సూచి స్థానాన్ని పొందడంలో విజయం సాధించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాయి శంకర్ రెడ్డి,శివపార్వతి దేవి,వెంకటరమణ,సతీష్ కుమార్ రెడ్డి,మాలతి,శ్రీదేవిఇతరఅధ్యాపకులు ,అధ్యా పకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని సూపర్ జీఎస్టీ ప్రయోజనాలనుసమాజంలోఅవగాహన కల్పించడానికి కృషిచేయడానికి పనిచేస్తామని తెలిపారు.

## ట్రాక్టర్ కిందపడి రైతు మృతి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం అడవి కమ్మపల్లెకు చెందిన రైతు నల్లబోతుల జనార్ధన (50) మిల్లర్ రిపేర్ పనులు చేస్తూ అనుకోకుండా ట్రాక్టర్ కిందపడి బుధవారం మృతి చెందాడు పోలీసుల వివరాల మేరకు జనార్ధన తన సొంత ట్రాక్టర్ తో ఉలవ పంట సాగు కోసం పొలానికి వెళ్లినట్లు తెలిపారు మిల్లర్ కార్లు ఊడి పోవడంతో ట్రాక్టర్ ఆపి మిల్లర్ బ్లేడ్లు బిగిస్తూ ఉండగా అనుకోకుండా ట్రాక్టర్ వెనక్కు రావడంతో రైతు జనార్ధన ట్రాక్టర్ కింద పడినట్లు తెలిపారు. పొలం దగ్గర్లో ఉన్న గ్రామస్తులు గుర్తించి అతనిని చికిత్స కోసం రాయచోటికి తరలించారు మృతి చెందడంతో పోస్టుమార్టంనిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు . మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు కుమారులు ఇరువురికి వివాహం చేసినట్లు తెలిపారు ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధువులుకన్నీటి పర్యంతం అయ్యారు. అడవి కమ్మ పల్లెలోవిషాదఛా యలు అమ్ముకున్నాయి ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి

– చేనేత కుటుంబాలకి రూ.25 వేలు చేనేత భరోసా ఇవ్వాలి – జిల్లా చేనేత జౌళి శాఖ ఏడికి ఓర్సు వీరభాస్కర్ వినతి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నేతన్నల సమస్యలపరిష్కారానికి చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ బుధవారం అన్నమయ్య జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి పవన్ కుమారుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేనేత కార్మికులు అనేక హామీలు ఇచ్చిందన్నారు.కానీ అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ఎన్నికల్లో చేనేతల ఓట్లు వేయించుకొని,ఇప్పుడు వారికి ఎటువంటి పథకాలు అమలు చేయకపోవడం దురదృష్టకర మన్నారు.



ఇప్పటికైన చేనేత జౌళి మంత్రి సవితమ్మ చేనేత కార్మికులను గుంత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసే ఆదుకోవాలని,ప్రతి నేతన్న కుటుంబానికి ఏడాదికి రూ.25000/- చేనేత భరోసా అందే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ప్రతి 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు సామాజిక పింఛన్లు అందించాలన్నారు.దీనిపై మంత్రిని అడిగితే అన్ని పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నారని,కానీ జిల్లాలోని చేనేత జౌళి శాఖ అధికారులు అడిగితే మాకు ఇంకా జీవో జారీ చేయలేదనిసమాధానంచెబుతున్నారన్నారు. ఇప్పటికైనాకూటమిప్రభుత్వంనేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం గాలివీడు మండలం అధ్యక్షులు శిభ్యాల వెంకటరమ,చేనేత కార్మికులు శివ ప్రసాద్,రెడ్డి బాబు,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

ఉత్తమ సేవలతోనే వారికి సమాజంలో గుర్తింపు - డిఇఓ సుబ్రహ్మణ్యం వెల్లడి




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** : సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి నప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చెందిన గడ్డం భయారెడ్డికి బుధవారం ఉదయం పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనను మెరుగుపరచుకోవాలన్నారు. గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన భయా రెడ్డి సేవలు మరువలేమన్నారు. పాఠశాలకు వారు అందించిన సేవలను విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం డీఈఓ తోపాటు ఉపాధ్యాయుల బృందం దుశ్యాలవులతో, పూల మాలలతో జ్ఞాపికలను ఇచ్చి భయరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని సైరాబాను, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, చిన్నపిల్లల వైద్యులు భయారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ

- విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలి
- డీఈవో సుబ్రహ్మణ్యం సూచన



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో శాస్త్రీ ఆలోచన దృక్పథం పెంపొందించడానికి చెకుముకి సైన్స్ ప్రతిభాపరీక్ష ఉపయోగపడుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులతో కలిసి చెకుముకి సంబరాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి చెకు ముకి సైన్స సంబరాలు తోడ్పడ తాయన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యా యులు విద్యార్థులు తప్పనిసరిగా ఈ సంబ రాల్లో పాల్గొనేటట్లు చొరవ చూపాలన్నారు. అనంతరం అన్నమయ్యజిల్లాజనవిజ్ఞానవేదికప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలోని 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు సైన్స్‌సంబరాలు పాల్గొనేందుకు అర్హుల న్నారు. ఈ సంబరాలు పాఠశాల స్థాయిలో అక్టోబర్18, మండల స్థాయిలో నవంబర్ 1, జిల్లా స్థాయిలో నవంబర్ 23, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి, డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, ఐఈడి కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రధానోపాధ్యాయులు శివయ్య, రెడ్డన్న , చేతి వ్రాత నిపుణులు రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం
- పప్పిరెడ్డిపల్లెలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డుకు భూమిపూజ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని,అంకిశెట్టిపల్లె పంచాయతీ,పప్పిరెడ్డిపల్లి కాలనీ ఇండ్లు నందు 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమిపూజ చేశారు.బుధవారం జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా జంగాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి శాలువ,పూలమాలలతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయ డానికిగాను సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాన్నిఅన్నివిధాల అభివృద్ధి చేయడం కోసం తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో మదనపల్లి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్, ఇంజనీరింగ్ ఏఈ రమణ,రాయచోటి శశికుమాం ,రాజా, సోమశేఖర్, జెసిబి వేణు ,గురునాథ్ యాదవ్,బైగారి రాజా నాయుడు, ఇంజ నీరింగ్,సచివాలయ సిబ్బంది స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. చెరువులు, నీటి కుంటలు, బోర్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు పిల్లలను వెళ్లనీయకూడదని హెచ్చరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పేకాట, కోడి పందాలు, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎక్కడైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. ప్రజల సహకారమే నేరాలను అరికట్టే అసలు బలం అన్నారు. ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం అన్నారు.

# గుర్రంకొండలో సంయుక్త కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గుర్రంకొండ,మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గుర్రంకొండ లోని రేషన్ షాప్/ చౌక ధర దుకాణం నెంబర్ 03ను మరియు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ చౌక ధర దుకాణానికి ఎంత మంది వస్తున్నారు, సరుకు సరిగా వస్తోందా లేదా వంటి ప్రశ్నలు అడిగి చౌకధర దుకాణంలో పనిచేస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం గుర్రంకొండ మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, తదితరులతో పిజిఆర్ఎస్, రీ సర్వే, పౌరసరఫరాలు, తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు.



# ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం




**పెనగలూరు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్టీ శ్రీ సాయి లక్ష్మీ ఆధ్వర్యంలో ఏకలవ్య ఫౌం డేషన్ ట్రస్ట్ ద్వారా పెనగలూరు మండలం లో దసరా సందర్భంగా నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఏపీ. మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ పెనగలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నాయుడువారిపల్లి , పెనగలూరు జిల్లాహై స్కూల్‌లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థునులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు అందుకున్నారు.





# మిట్స్ యూనివర్శిటీలో రక్తదాన,నేత్ర,దంత వైద్య శిబిరాలు

– హాజరైన యూనివర్సిటీ ప్రో–చాన్సలర్ నాదెళ్ల ద్వారకానాథ్ నాయుడు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో బుధవారం మదనపల్లె లయన్స్ క్లబ్, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మరియు స్కంద సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ మదనపల్లె సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం,నేత్ర వైద్య మరియు దంత వైద్య (డెంటల్) శిబిరాలు నిర్వహించారని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ప్రో–చాన్సలర్ నాదెళ్ల ద్వారకానాథ్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక సేవా భావన పెంపొందించడానికి ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.రక్తదానం అనేది అత్యున్నతమైన సేవగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడమే కాకుండా ఉచిత నేత్ర పరీక్షలు,దంత పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు నేత్ర ఆరోగ్యం,దంత పరిశుభ్రత మరియు సాధారణ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధి లయన్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ ఆరోగ్య రక్షణలో విద్యాసంస్థల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు స్కందా హాస్పిటల్ నిపుణులు విద్యార్థులకు విలువైన వైద్య సూచనలు అందించారు.ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ రక్త బ్యాంకులకు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమల్ బాషా,డాక్టర్ చెన్నయ్య,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవీన్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ నివేదిత,దంత వైద్య నిపుణులు డాక్టర్ రెడ్డి అఖిల్,డాక్టర్ మేఘన,ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ పి.రాజేష్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# "ఎంపవరింగ్ అకాడెమిక్ రీసెర్చ్

- ఎమర్జింగ్ డొమైన్స్ అండ్ ఫండింగ్ ఆపర్చ్యునిటీస్"
- అన్నమాచార్య యూనివర్సిటీలో గెస్ట్ లెక్చర్



**రాజంపేట, మేజర్‌న్యూస్ :**
అన్నమాచార్యయూనివర్సిటీలో అకాడెమిక్ రీసెర్చ్‌కి బలాన్ని చేకూర్చే ఉద్దేశ్యంతో "ఎంపవరింగ్ అకాడెమిక్ రీసెర్చ్: ఎమర్జింగ్ డొమైన్స్ అండ్ ఫండింగ్ ఆపర్చ్యునిటీస్" అనే అంశంపై ఒక రోజు గెస్ట్ లెక్చర్ అక్టోబర్ 8, 2025న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగాడా.కె.ఆర్. మురళీ మోహన్ , భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖలో ఇంటర్‌డిసిప్లినరీ సైబర్–ఫిజికల్ సిస్టమ్స్ మిషన్ డైరెక్టర్‌గా పనిచేసిన సైంటిస్టు–జీ (రిటైర్డ్) హాజరయ్యారు. ఆయన డెల్హీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో పీహెచ్.డి పూర్తి చేసి, హార్వర్డ్ యూనివర్సిటీలో సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ పాలసీ కోర్సు చేశారు. ఆయన పరిశోధన రంగాలు బిగ్ డేటా, క్వాంటం టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ మొదలైనవి. "ఇండియన్ క్వాంటం మిషన్ ఆర్కిటెక్ట్"గా ప్రసిద్ధి చెందిన ఆయన, డీఆర్‌డీఓ, డీఓఎస్, ఎంఓఈఎఫ్,ఎంఈఐటీవైవంటిసంస్థలతో సాంకేతికఅనుసంధానంకలిగి ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యా ర్థులు కేవలం సూత్రప్రాయంగా నేర్చుకోవడమే కాకుండా సామాజిక సమస్యలను ఆధారంగా తీసుకుని ప్రాజెక్ట్‌వర్క్‌చేయడం ద్వారా ప్రాక్టికల్ పరిష్కారాలు కనుగొనాలి అన్నారు. రీసెర్చ్‌లో విజయవంతం కావాలంటే సరైన వ్యూహం (స్ట్రాటజీ) అవసరమని చెప్పారు. రీసెర్చ్ పునాది ఫ్యాకల్టీ స్థాయిలో ఏర్పడాలి, అదే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి దారితీస్తుంది అని ఆయన సూచించారు.అలాగే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులే రీసెర్చ్‌కి బలం కావాలి, వారు చేసే పరిశోధన ఉత్పత్తుల రూపంలోకి మారాలి, ఆ ఉత్పత్తులు ప్రోటోటైప్ రూపంలో అభివృద్ధి చెందితే అవి స్టార్టప్‌లుగా మారతాయి, ఈ స్టార్టప్‌లు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి అని వివరించారు. రీసెర్చ్ నుండి స్టార్టప్ వరకు మొత్తం ప్రక్రియ సుమారు మూడు సంవత్సరాలు పట్టవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా, శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖలు / విభాగాలు / స్వయంప్రతిపత్తి సంస్థలు అయిన డీఆర్‌డీఓ , డీఓఎస్ , ఎంఓఈఎఫ్ , ఎంఈఐటీవైవంటిసంస్థలుపరిశోధనస్టార్టప్‌అభివృద్ధికి విస్తృతమైన నిధి (ఫండింగ్) అవకాశాలను అందిస్తున్నాయనిపేర్కొన్నారు.విద్యార్థులు అధ్యాపకులు ఈ అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి చాన్సలర్ డాక్టర్ సి. గంగిరెడ్డి , వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ , అలాగే అన్ని విభాగాధిపతులు, డీన్లు మరియు అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, పాల్గొన్న విద్యార్థులు రీసెర్చ్ మరియు స్టార్టప్ అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.



# అటవీ వనరులను- జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరజ్ కుమార్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ నందు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనము మరియు వక్తృత్వపు పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ. తేదీ నుంచి 8వ .తేదీ వరకు నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా చిట్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ, మొదట ఇది వన్యప్రాణి దినోత్సవం గా 1952 సంవత్సరంలో ప్రారంభమై తర్వాత దీన్ని అక్టోబర్ 2వ నుంచి 8వ.తేదీ వరకు వారమంతా జరుపుకునే వన్యప్రాణి వారోత్సవంగా మార్చడం జరిగిందని అన్నారు.జిమ్ కార్బెట్ ఒక వేటగాడిగా ప్రారంభమైనా,జీవితాంతం ప్రకృతి, జంతువులు,పర్యావరణ సంరక్షణకు సేవలందించిన మహానుభావుడని, ఆయనకు గుర్తుగా జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ అని పేరు పెట్టారని తెలిపారు.పాఠశాలప్రధానఉపాధ్యాయులు బి.దుర్గ రాజు మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి పర్యావరణము జీవవైవిధ్యం పట్ల అవగాహన కలిగించుకొని, ప్రతి ఒక్కరూ మొక్కను నాటడం దాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు.నేడు "జాతీయ వన్యప్రాణి వారోత్సవాల" ముగింపు రోజున పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరజ్ కుమార్ వారిసిబ్బందిచేతులమీదుగా, విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీ కళావతి సుహాసిని శివ నారాయణ ఆర్ట్ టీచర్ పెంచల్ దాస్, సుభాష్ చంద్రబోస్‌తో పాటు, చిట్వేల్ అటవీ శాఖ సిబ్బంది ఫారెస్ట్ బ్యూట్ ఆఫీసర్ కరీముల్లా, చెంగమ్మ, స్ట్రైక్ ఆఫీసర్ యశ్వంత్, డ్రైవర్ హరి పాల్గొన్నారు.



# అండర్ 19 సాఫ్ట్‌బాల్ ఎంపికలో మోడల్ స్కూల్ సత్తా



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అండర్ 19 ఎస్జిఎఫ్ సాఫ్ట్ బాల్ ఎంపికలలో పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కడప జిల్లా పోరుమామిళ్ల జూనియర్ కళాశాల నందు బుధవారం బాల బాలికల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినిలు జాస్మిన్ టెన్త్ క్లాస్, హర్షిత సెకండ్ ఇయర్ సిఇసి, సంధ్య సెకండియర్ ఎంపీసీ, అబ్బాయిల విభాగంలో రిషిత్ వర్మ టెన్త్ క్లాస్, హేమంత్ టెన్త్ క్లాస్, బేస్బాల్ విభాగంలో జాస్మిన్ టెన్త్ క్లాస్, హర్షిత సెకండ్ ఇయర్ సీఈసీ, అబ్బాయిల విభాగంలో రిషిత వర్మ టెన్త్ క్లాస్, మోహిత్ ఇన్ టెన్త్ క్లాస్ లు అత్యధిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు నీలకంఠ హర్షం వ్యక్తం చేశారు



# ఒంటిమిట్ట మండల ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి

- సమయానుకూలంగా పనిచేయండి
- ఒంటిమిట్ట మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బందిపై మండల రెవెన్యూ అధికారి దామోదర్ రెడ్డి ఫైర్



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది తో మండల రెవెన్యూ కార్యాలయ అధికారి దామోదర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూ మండల ప్రజల సమస్యలపై సీరియస్ గా తీసుకొని రెవెన్యూ సిబ్బంది పనిచేయాలని సమయానుకూలంగా ప్రజల సమస్యలపై స్పందించాలని ఆయన రెవెన్యూ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా మండల ప్రజలు ఎవరైనా సమస్యలతో వస్తే వారి సమస్యను వెంటనే నా దృష్టికితీసుకురావాలని,మండలకార్యాలయానికి సమయానికి హాజరుకావాలని సిబ్బందినీఆయనహెచ్చరించారు.ముఖ్యంగాభూ సమస్యలపై వచ్చిన రైతన్నలకువారికిఇచ్చిన గడువు లోపల వారి పనులు చేయాలని, రెవెన్యూ సిబ్బందికి తగుసూచనలుసలహాలుఇచ్చారు.కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది. మండల పరిషత్ కార్యాలయ అధికారి సుజాతమ్మ పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు 20వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ పో రం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి పథక సంచాలకులు టి వెంకట రత్నం , ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, ఎస్ టి ఏం సత్యనారాయణ , ఏపీడి మృత్యుంజయ రావు ఎస్ఆర్పి వెంకయ్య లు హాజరు అయ్యారు. మండలంలోనిఅన్నిపంచాయతీలలో జరిగిన పనులకు సంబందించి పద్దులు, ఖాతాలుపరిశీలించారు. అన్ని విషయాలపై సంబంధించి అడిట్ ను క్షుణ్ణంగా అధికారులకు తెలియజేయడం జరిగిందని ఎ.పి. ఒ. మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ , ఉపాధి సిబ్బంది మరియు సామాజిక తనిఖీ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఆడపూరు గ్రామపంచాయతీ లోగలడాక్టర్‌బి.ఆర్‌అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం మధ్యాహ్నం ఎంపీపీమేడా విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రాధాకృష్ణన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. పప్పు, తాలింపు నాసిరకంగా ఉందని మండిపడ్డారు ఈ నేపథ్యంలో వంటశాలను, స్టోర్‌ను, కూరగాయలను పరిశీలించి కూరగాయలు నాసిరకంగా ఉన్నాయని, కాంట్రాక్టర్ ఎవరని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కళాశాలలోని ప్రహరీ గోడ 130 అడుగులు పడిపోవడంతో జంతువులు, విష సర్పాలు లోపలికి వస్తున్నాయని విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యతని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీ నిధులతో లక్ష పదివేల రూపాయలతో ప్రహరీ కూడా నిర్వహించడం జరిగిందని. వర్షాకాలంలో ఆ ప్రహరీ గోడ కూలిపోవడంతో జంతువులు, విష సర్పాలులోనికి రావడం జరుగుతాయని, పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ పరిశీలించి నాలుగు లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేయడం జరిగింది. దీంతో త్వరలో ప్రహరీ గోడను నిర్మిస్తామని ఎంపీపీ తెలిపారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టీ 2.0లో ఎలాంటి వస్తువులు ధరలు తగ్గాయనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేల్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జీవి పల్లవి,ఎంపీడీఓ అబ్దుల్ షకూర్ ,ఎంఈఓ రాజశేఖర్,భీమేశ్వరాచారి మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



## రైల్వే కోడూరులో యువకుడు దుర్మరణం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో మంగళ వారం రాత్రి యాక్సిస్ బ్యాంక్ దగ్గర బైకు లారీ ఢీకొన్న ఘటనలో బైకు మీద ఉన్న వ్యక్తి అయిన అక్కడికక్కడే రోడ్డు ప్రమాదంలో బొక్కసం మహేంద్ర (27) అనే యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ రోడ్డులోని రంగనాయకులు పేటకు చెందిన మహేంద్ర మోటార్‌బైకుపై వెళు తుండగా, ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించినట్లు సమాచారం.పోలీసులుఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైవే ప్రధాన కడప, చెన్నై రహదారి మీద పశువుల రోడ్డు మీద వదులుతున్నారు.వాటిని తప్పించపోయి కూడా తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.వీటిని నివారించాలని సంబంధిత అధికారులు చొరవచూపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి న్యాయవ్యవస్థకు మచ్చ

– బీఎస్పీ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మిద్దేపల్లి బాలాజీ ఖండన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మూడురోజుల క్రితం దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.ఆర్.గవాయిపై జరిగిన దాడిని బహుజన సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మిద్దేపల్లి బాలాజీ తీవ్రంగా ఖండించారు.బుధవారం పట్టణం లోని స్థానిక బిఎస్పీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులతోకలిసిఆయన పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా మిద్దేపల్లి బాలాజీ మాట్లాడుతూ గ్రామా ల్లోనే కాదు భారతదేశంలో అత్యున్నతమైన పదవిలో ఉన్న దళిత బహుజనులకు విలువలేదని, భారతదేశం లోని దళిత బహుజనులకు స్వేచ్ఛ సమానత్వం దొరకదనడానికి ఈ ఘటనే నిదర్శన మన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ బడుగు, బలహీన వర్గాల బహుజనులను అగ్రకులాల వారు కించపరుస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం న్యాయ స్థానంలో ప్రముఖ న్యాయమూర్తి బి.ఆర్.గవాయికి జరిగినఅవమానం దేశ న్యాయ వ్యవస్థకు మాయని మచ్చగాఅభివర్ణించారు.రాజ్యాధికారం ఒక్కటే బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెడు తుందని గుర్తించాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకివస్తేనేబహుజనులకుఇలాంటి అవమానాలు మరెక్కడజరగవనేభారతరాజ్యాంగంఅమల వుతుం దన్నారు.బి.ఆర్ గవా యిపై జరిగిన దాడిని బీఎస్పీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఎస్పీ నాయకులు చంద్రన్న, శివ, మహేష్, ప్రశాంత్ శశి,తిరువదనతదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలంలో పర్యటన

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణములోని ఆర్ అండ్ బి బంగ్లాలో బుధవారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలంలో పర్యటించనున్నారు.శ్రీశైలం దర్శనానంతరం ప్రధాని కర్నూల్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొన నున్నట్లు తెలిపారు.జిఎస్టి శాతం తగ్గించడం వల్ల ప్రజలకు లబ్ధిచేకూరే లాభాలపై ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించే అవకాశం ఉందన్నారు.కల్తీ మద్యంపై ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు హర్షనీయం అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ పై ఎటు వంటి చర్యలు తీసుకోకుండా నేటికీ కూడా వత్తాసు పలుకుతుండడం శోచనీయం మన్నారు.ఈ కూటమి ప్రభుత్వంలో మొలకల చెరువులో జరిగిన కల్తీ మద్యం కేసులో టిడిపి నాయ కుల్ని సస్పెండ్ చేయడం హర్షనీయమని,వైసీపీ నాయకులు ఇప్పటికైనా ప్రభుత్వంపై అబాండాలుమాని రాజనీతిని ప్రదర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకు రాలు సునీత,27వవార్డ్ కౌన్సిలర్ రాఘవ పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## రాజంపేట - ఆర్టిసి ప్రాంగణంలో ఆర్టీసీ డ్రైవర్లు ధర్నా



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట ఆర్టీసీ డిపో వద్ద బుధవారం హయ్యర్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్టిగుంట వద్ద గాయపడిన ఆర్టీసీ డ్రైవర్ ఎస్ కె వి. భాష మాట్లాడుతూ ప్రయాణికులు తమపై దాడి చేస్తే అధికారులు స్పందించి కేసు నమోదు చేస్తే, తమకు రక్షణ ఉంటుందని డ్రైవర్లు తెలిపారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు ఎక్కడపడితే అక్కడ బస్సు ఆపాలని డిమాండ్ చేస్తున్నారని. ఆపకుంటే దాడి చేస్తున్నారని తెలిపారు. దీనిపై స్పష్టమైన హామీ వచ్చినంతవరకు తాము బస్సులు నడిపేది లేదని అన్నారు అంతేకాక బుధవారంఉదయంఒంటిమిట్టలో, నిన్న సెట్టిగుంట వద్ద, మైదుకూరు సమీపంలో డ్రైవర్ల పై బస్సు ఆపలేదని ప్రయాణికుల దాడి చేశారు.ఈ దాడిలోడ్రైవర్లకు గాయాలయ్యాయి.మహిళ లకు ఉచిత ప్రయాణమూలంగా బస్సులు కిక్కిరిసిపోతున్నాయి.దీనితో పలు ప్రాంతా లల్లో డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళ్ళి పోతున్నారు.ప్రయాణికులు ఆగ్రహంతో డ్రైవర్ల పై దాడులు చేస్తున్నారు అని అన్నారు .ఇందుకు నిరసనగారాజంపేట ఆర్టీసీ డిపో వద్ద హైయర్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు బస్సులు నిలిపివేసి ధర్నా చేసినారు.తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డ్రైవర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డ్రైవర్లు అద్దె బస్సు డ్రైవర్లు యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన...




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ ప్రభాకర్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ పన్నులు తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించార న్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యవసాయ యంత్రా లపై 12 శాతం ఉన్న జీఎస్టీను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్‌గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎంఎస్ఎంలపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అలాగే విద్యార్థులు అడిగిన పలు అనుమా నాలను వారు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి శివరామయ్య కళాశాల సిబ్బంది కృష్ణప్ప, జయచంద్ర రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, నాగ మోహన్, రేష్మ, అమరావతి, నోములమ్మ, కళావతి,అల్తాఫ్ భాను, లక్ష్మీ నారాయణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి దేశాభివృద్ధికి బాటలు వేద్దాం

మదనపల్లెలో జిల్లా ఆత్మనిర్భర్ భారత్ కార్యశాల – హాజరైన బిజెపీ నాయకులు సాయిలోకేష్,మిట్టా పార్థసారథి





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆత్మనిర్భర్ భారత్, అన్నమయ్య జిల్లా కార్యశాల బుధవారం మదనపల్లిలో జరిగింది.బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ 2014 నుంచి ప్రారంభమైన నరేంద్ర మోడీ పరిపాలనలో నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని అభివృద్ధి వైపు వికసిత్ భారత లక్ష్యంగా 2047కి ఆర్థిక అభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా మొదటి స్థానంలో నిలబడే విధంగా పరిపాలన కొనసాగుతోం దన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన కదిరి మాజీ శాసనసభ్యులు మిట్టా పార్థసారథి మాట్లాడుతూ అమెరికా ఆంక్షలు తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇంటింటా స్వదేశీ పేరుతో గ్రామస్థాయిలో ఇంటింటా స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోషల్ మీడియా మాధ్యమంగా, వీధి నాటకాలు,ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కల్పించి తద్వారా విదేశీ మారక ద్రవ్యం నిల్వలు పెరిగే విధంగా మరియు చేతివృత్తులు హస్తకళలపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలలో వెలుగులు నింపేవిధంగా ప్రతి ఒక్కరు చిన్న వ్యాపారస్తులు కూడా విదేశాల నుంచి వచ్చే వస్తువులను కాకుండా స్వదేశంలో తయారయ్యే వస్తువులను విక్రయించే విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్పర్సన్ జకియా ఖానం,జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా కో– కన్వీనర్లు రామ్మోహన్,చీర్ల శ్రీనివాస్ యాదవ్,ఆదిలక్ష్మమ్మ,కిసాన్ మోర్చ రాయలసీమజోనల్ఇంచార్జ్ఓసూరికిరణ్ కుమార్, రాజంపేటపార్లమెంట్మహిళా మోర్చా నాయకురాలుబాలజ్యోతి,బండి ఆనంద్,పిల్లస్వామి నాయక్, బర్నేపల్లిరవికుమార్,నిమ్మనపల్లిపురుషోత్తం, శోభారాణి,బాలజ్యోతి,మఠంకిరణ్‌కుమార్,పూల నాగరాజు పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దవటం సింగిల్ విండో అధ్యక్షుడిగా దశరధ రామానాయుడు నియామకం

రైతు సేవే ధ్యేయం – పార్టీ విశ్వాసానికి ప్రతీక దశరధ రామానాయుడు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** కమ్మపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దశరధ రామానాయుడు సిద్దవటం మండల సింగిల్ విండో అధ్యక్షుడిగా నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా ఈ నియామకం జరగడం పట్ల టీడీపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.పార్టీ పట్ల అచంచల నిబద్ధతతో, గ్రామస్థాయిలో నాయకత్వం వహిస్తూ, రైతు సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా దశరధ రామానాయుడు ప్రసిద్ధి పొందారు. కమ్మపాలెం పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు. నాయకత్వం గుర్తించిన పార్టీ అధిష్టానందశరధరామానాయుడు పార్టీకి దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయనను పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ చమర్తి జగన్మోహన్ రాజు గుర్తించి సింగిల్ విండో అధ్యక్ష పదవిని అప్పగించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. “నా నియామకం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, సిద్దవటం ప్రాంతంలోని ప్రతి రైతు కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నాను. సింగిల్ విండో ద్వారా రైతులకు సమయానికి విత్తనాలు, ఎరువులు, రుణ సౌకర్యాలు అందేలా కృషి చేస్తాను,” అని రామానాయుడుచెప్పారు.రామానాయుడు నియామకంతో కమ్మపాలెం గ్రామం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. పార్టీ శ్రేణుల హర్షంటీడీపీ మండల అధ్యక్షులు, శనివరపు మోహన్ రెడ్డి, కూటమి నాయకులు మాట్లాడుతూ “దశరధ రామానాయుడు కృషి, అంకితభావం ఫలించింది. ఇలాంటి సేవామూర్తులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ బలోపేతం మరింత వృద్ధి చెందుతుంది” అన్నారు.రైతు మిత్రుడిగా గుర్తింపు రామానాయుడు గతంలో పలు వ్యవసాయ సంఘాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, పంటనష్టం, ఎరువుల కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో పాలుపంచు కున్నారు. రైతు మిత్రుడిగా,సేవాభావంతోవ్యవహరించే నాయకుడిగా ఆయనకు ప్రజల్లో విశేష గౌరవం ఉంది. పార్టీ విశ్వాసానికి ప్రతీక : కమ్మపాలెం గ్రామంలో ఆయన నియామకం కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నదనే నమ్మకాన్ని కలిగిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. రామానాయుడు నియామకం ద్వారా గ్రామీణ స్థాయిలో పార్టీకి కొత్త ఉత్సాహం, నూతన శక్తి లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.“సేవ మనసుంటేనే నాయకత్వం వస్తుంది. దశరధ రామానాయుడు నియామకం, ఆ నిజానికి నిదర్శనం.”



# అనారోగ్య,కుటుంబ సమస్యలతో రాజస్థాన్ వాసి ఆత్మహత్య

– దర్యాప్తు చేస్తున్న బి.కొత్తకోట పోలీసులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని పోకనాటి వీధిలో కాపురముండే ఉత్తం సింగ్ కుమారుడు విక్రమ్ సింగ్ (26) ఇతడిది స్వగ్రామం శివన గ్రామం, బాలహెూత్ర జిల్లా రాజస్థాన్ రాష్ట్రము. బ్రతుకుతెరువుని మొత్తం సుమారు ఆరు నెలల కిందట కొత్తకోటకి వచ్చాడు.వారి దూరపు బంధువైన గోపాల్‌సింగ్‌యొక్క అరుబుద ఫ్యాన్సీ స్టోర్ నందు పనిచేస్తూ జీవనం సాగించేవాడు.ఇతనికి ఆరోగ్య సమస్యలు మరియు కుటుంబ కలహాలు ఉండేవి.దీంతో మంగళవారం తేదీ ఫ్యాన్సీ స్టోరుకి సెలవు కారణంగా పోకనాటి వీధిలోని తన రూంలోనే ఉన్నాడు.సుమారు 6.30 గంటలకు మృతుడి చెల్లెలు నిర్మా కన్వర్ ఫోన్ చేయగా ఎవరు ఫోన్ లిఫ్ట్ చేయలేదు.తరువాత ఈమె సదరు ఇంటి యజమానికి ఫోన్ చేసి తన అన్న ఫోన్ తీయడం లేదు వెళ్లి చూడమని చెప్పగా,సదరు యజమాని గోపాల్ సింగ్ 8.30 గంటలకి రూము వద్దకు వెళ్లి చూడగా రూము తలుపులు మూసి ఉండి లోపల గడియ పెట్టబడి ఉండేది,కిటికీలో నుంచి చూడగా అప్పటికే విక్రమ్ సింగ్ నైలాన్ తాడుతో ఉరివేసుకున్నాడు.మృతుడి చెల్లెలు అయిన నిర్మల కన్వర్ ఫిర్యాదు మేరకు బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నకిలీ మద్యం కేసులో మరో ఇద్దరు నిందితులు అరెస్టు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో ఇటీవల జరిగిన నకిలీ మద్యం తయారీ కేసులో మొత్తం 14 మందిపై కేసులు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చూపారు. తాజాగా బుధవారం ఈ కేసులో 2వ ముద్దాయిగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం కు చెందిన కట్టా రాజు (46)ను ఈ కేసులో మరో ముద్దాయి 12వ ముద్దాయి అయిన కొడాలి శ్రీనివాస్ రావు (54) లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో ములకలచెరువు ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ములకలచెరువులో నకిలీ మద్యం తయారు కేసులో 14 మందిపై కేసులు నమోదు చేయగా 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మిగిలిన ఇద్దరిని కూడా త్వరలో పట్టుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అదుపులోకి తీసుకున్న కట్టా నాగరాజు నకిలీ మద్యం తయారు కేసులో మొదటి ప్రధాన ముద్దాయి అయినా జనార్ధన్ రావుకు ముఖ్య అనుచరుడుగా ఉంటూ గోడౌన్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాడు. అదే విధంగా 12వ ముద్దాయి కొడాలి శ్రీనివాస్ రావు నకిలీ భద్రం తయారు చేసే గోడౌన్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్నాడు. అదుపులోకి తీసుకున్న వీరిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ కిషోర్ కుమార్ తెలిపారు.

# అంగన్వాడీలో పోషణ మాసోత్సవాలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం కొండయ్య గారి పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ వర్కర్లు, ఎం ఎల్ హెచ్ పి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గర్భవతులు, బాలింతలు జాగ్రత్తగా చూసుకోవాలని, వారికి ఎటువంటి ఆహారం తీసుకోవాలి, ఎటువంటి వైద్యం తీసుకోవాలి, అలాగే ఇళ్ల చుట్టూ ఎటువంటి వాతావరణం నెలకొలపాలి, కాచి వడ పోసిన నీటిని తాగాలని తెలియజేశారు.

# జిల్లాస్థాయి పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కె.జ్యోత్స్న (జావలిన్ త్రోలో ప్రథమ స్థానం),వై.మధురిమ (400 మీటర్స్ పరుగు పందెం ద్వితీయ స్థానం),బి.బాలు (హై జంప్ ప్రథమ స్థానం) సాధించి జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ అండర్ –19 పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పాఠశాల మరియు బి.కొత్తకోట మండల,అన్నమయ్య జిల్లా కీర్తి ప్రతిష్టలను పెంచాలని ఆయన ఆకాంక్షించారు.గెలుపొందిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు సుధీర్ బాబు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం అభినందించారు.



# ఈసారైనా ప్రజలకు ఉపయోగపడేనా కథనంపై ఎమ్మెల్యే సీరియస్

■ ఉత్కంఠగా సాగిన సర్వసభ్య సమావేశం ■ 80 లక్షల మండల గ్రాంట్ నిధులు ఏమయ్యాయి వాటిపై నివేదిక ఇవ్వండి ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



**చిట్వేలి మేజర్‌న్యూస్** : ఈసారైనా ప్రజలకు ఉపయోగపడే నా సర్వసభ్య సమావేశాలు తూతూ మంత్రమేనా సర్వసభ్య సమావేశాలతో ప్రజలకు ఒరిగిందేమిటి 80 లక్షల మండల గ్రాంట్ నిధులు ఏమయ్యాయి. అన్న నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించినకథనానికి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, సీరియస్ అయ్యారు. బుధవారం, మండల పరిషత్ సభా భవనంలో ఎంపిపీ చంద్ర, ఎంపీడీవో శ్రీనివాసులు, అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పగడాల వరలక్ష్మి, పాల్గొన్నారు. ఎంపీడీవో అధ్యక్షతన మొదలైన కార్యక్రమంలో అజెండా అంశాలపై 16 శాఖలకు సంబంధించిన వారు ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విధి విధానాలపై సర్పంచులకు ఎంపీటీసీలకు వివరించారు. పలువురు సర్పంచులు సభ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. వాటిపై ఆరా తీశారు. 80 లక్షల నిధులు ఏమయ్యాయి అన్న పత్రికలో వచ్చిన కథనానికి ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ఓ కమిటీని ఏర్పాటు చేసి పూర్తి నివేదిక తీసుకుంటానని సర్వసభ్య సమావేశంలో అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అంటే మండల అభివృద్ధికి బాటగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, వారి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. గతంలో జరిగిన అవకతవకలపై ఆరా తీశారు సర్వసభ్య సమావేశం అంటే మినిట్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. అధికారులు నోరు వెళ్లబుచ్చు కున్నారు. ఎందుకంటే మినిట్ బుక్కు లేకపోవడం అందరిని ఆశ్చర్యంలో ఆలోచింపజేసే విధంగా సభలో మినిట్ బుక్కు లేకపోవడం ఏందని అందరూ అడిగారు.మండల గ్రాంట్ నిధులకు సంబంధించి మీ దగ్గర అన్ని పూర్తి సమాచారం ఉందా అంటే ఒక అరగంట సేపు హడావుడి చేశారే తప్ప పూర్తి నివేదిక ఒక్కరు కూడా సర్వసభ్య సమావేశం దృష్టికి అధికారులు తేలేకపోయారు. 16 శాఖలకు సంబంధించిన అధికారులు సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ ఫలాలపై ప్రజలకు అందుతున్న విషయాలు జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు త్రాగునీరు పారిశుధ్య కార్యక్రమం రైతు సమస్యలు రైతులకు అందుతున్న కొరముట్లపై అవగాహన కార్యక్రమాలు వంటి విషయాలు క్షుణ్ణంగా సమావేశంలో ప్రతి అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశంలో అప్పటికి ఇప్పటికీ సమావేశంలో తేడా కనపడకపోవడం ఏంటని ప్రతి ఒక్క నివేదిక ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ యొక్క సమావేశంలో నిర్దేశించిన వాటిని మరలా నిర్వహించే సమావేశం రోజుటికీ పూర్తి వివరాలతో ఆయా శాఖలకు సంబంధించిన వారు సమావేశానికి రావాలని నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. అదే సమావేశంలో గత ప్రభుత్వంలో ఉన్న అప్పుడు ప్రశ్నించిన వారే సర్పంచ్, ఎంపీటీసీ, పలు వంశాలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సమాధానం చెప్పమని ఎమ్మెల్యే అధికారులను అడిగారు. ఏమి చెప్పాలో అర్థం కాక కాసేపు సమావేశం ఆపుచేసి సందర్భం కూడా ఎదురైంది. ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతోసర్వసభ్యసమావేశంకొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం అంటే ప్రజలకు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మండల గ్రాంట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు అధికారులు వహించి నిధులు వినియోగించాలన్నారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని సమావేశంలో వారు వెల్లడించారు. తేడా జరిగితే ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్క శాఖను కూడా నేరుగా నేనే వచ్చి ఆయా శాఖను సందర్శించి ప్రజలకు అందుతున్న వాటిపై ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. మండల గ్రాంట్‌లో ఎలాంటి అవకతవకలు జరిగినట్లు బయటపడితే ఉపేక్షించేది లేదని సమావేశంలో హెచ్చరించారు. టిడిపి నాయకులు రాజ కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ నాన్నబాల నాగార్జున, ఎప్పటి నుండో ఇలాగే కొనసాగుతుందని సర్వసభ్య సమావేశం అంటే ప్రజలకు ఓ భరోసా అన్నారు. ప్రభుత్వ నిధులపై ప్రజలకు అధికారం ఉంది తప్ప అడ్డదారులకు కావు లేదన్నారు. అటవీ శాఖ సంబంధించిన అధికారి సర్వసభ్య సమావేశంలో రైతులకు జాగ్రత్తలు తెలిపారు. సోమశిల బ్యాక్ వాటర్ నుండి మల్లెమడుగు ,కూటలమర్రి, మీదుగా అడివిని ఆనుకొని ఉన్నగ్రామాల నివాసముంటున్న రైతులు ప్రజలు పెద్దపులి సంచరిస్తున్న విషయాన్ని సర్వసభ్య సమావేశంలో వాటి వివరాలను తెలియజేశారు. అడవి ఆనుకొని ఉన్న గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని రాత్రిపూట అడవిలోకి వెళ్లరాదని పెద్దపులి అడుగుజాడలు కనుక్కున్నామని ఎలాంటివినకడిమీకంటపడిన అటు విశాఖ అధికారులకు తెలియజేయాలని ఆయా గ్రామపంచా యతీ ప్రజా ప్రతినిధులకు చుట్టుపక్కల గ్రామాల వారి ప్రజలకు తెలియజేయాలని సర్పంచులకు అధికారి సూచించారు.





**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క సాయి వికాస్ రెడ్డి**

సర్వసభ్యసమావేశం అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజల నుండి వినతులను ఎమ్మెల్యే ముక్క సాయివికాస్‌రెడ్డిస్వీకరించారు. పలువురు ప్రజా సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలతో వచ్చిన ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చి వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూనే ఉంటా మన్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందినప్పుడే ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని అందించిన వారిమవుతామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కార దిశగా ప్రజల పక్షాన నిలిచి ముందుకు వెళతామన్నారు. చిట్వేలి మం డలంలో ఉపాధ్యాయుల కొరతపై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో భర్తీ చేస్తామని మంత్రి లోకేష్ కార్యాలయం నుండి కమిషనర్ తెలియజేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సుమిత్ర, తాసిల్దార్ స్పందన రెడ్డి, దేవ మా చిపల్లి సర్పంచ్ ఎల్వి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యంరెడ్డి,రైల్వేకోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన 16 శాఖలకు సంబంధించిన అధికారులు, సర్పం చులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ నెంబర్ అల్లా బక్స్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లు ,పాఠశాలలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

■ మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి ■ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి,మేజర్‌న్యూస్** : సంక్షేమ హాస్టళ్లు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.... జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, తదితర శాఖల అధికారులు, వివిధ మండలాల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు మరియు సంక్షేమ పాఠశాలల పనితీరు మరియు వసతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగిన తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల భద్రత అధికారుల బాధ్యత అని సూచించారు. హాస్టళ్లు మరియు పాఠశాలల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో వంటశాలల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కేవలం ఆర్వో నీటిని మాత్రమే వాడాలని ఆదేశించారు. వంటశాలలలో ఉపయోగించే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకూడదని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను వారానికి ఒకసారి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. వంటశాలలు, పిల్లలు తినే ప్రాంతాలను ప్రతిరోజు పరిశుభ్రం చేయడంతో పాటు వారానికి ఒకసారి పూర్తిస్థాయిలో సానిటరీ చేయాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ వంటి వాటి పైప్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, డ్యామేజ్ అయితే వెంటనే మార్చాలన్నారు.విద్యార్థినీ విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని గమనిస్తూ ఉండాలని ఎటువంటి చిన్న మార్పులు గమనించిన వెంటనే మెడికల్ చెకప్ చేయించి, అవసరమైతే సమీపఆరోగ్యకేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. హాస్టల్ మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనలో మార్పులుగమనించి, వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజన పథకంలో భోజనం నాణ్యతగా ఉండాలని, ప్రతి రోజు కనీసం ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు పిల్లలతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. మెను ప్రకారంభోజనం ఉండాలని ఎటువంటి మార్పులు లేకుండాచూడాలన్నారు.ఈసమావేశంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, విద్య శాఖల జిల్లా అధికారులు వివిధ మండలాల ఎంఈఓ లు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కింద పడి యువకుడు మృతి

గుంతల రోడ్డే ప్రమాదానికి కారణమని బీఎస్పీ ఆరోపణ

ఇప్పటికైనా రోడ్లకు మరమ్మత్తులు చేయాలని వినతి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అతుకుల,గతుకుల రోడ్డులో ద్విచక్ర వాహనంలో పయనించిన ఓ యువకుడు ప్రమాదం బారిన పడి బస్సు కింద పడి మృతి చెందాడు.ఈ దుర్ఘటన బుధవారం మదనపల్లి మండల పరిధిలో జరిగింది.తాలూకాపోలీసులుతెలిపినవివరాల మేరకు నిమ్మనపల్లి మండలం, తవళం పంచాయతీ,కుమ్మరపల్లెకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి,రెడ్డిరాణి దంపతుల కుమారుడు రంజిత్ కుమార్ (19) ఇంటర్ వరకు చదివి,ప్రస్తుతం మదనపల్లిలో ఫోటో స్టూడియోలో పనులు నేర్చుకుంటు న్నాడు.ఈ క్రమంలో బుధవారం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు బయలు దేరాడు.మార్గమధ్యంలోని వశిష్ట స్కూల్ వద్ద ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును అధికమించే క్రమంలో రోడ్డుపై పడిన గుంతలు,రోడ్డు కోసుకుపోవడం కారణంగా అదుపు తప్పి కిందపడ్డాడు.దీంతో వెనకే వస్తున్న బస్సు రంజిత్ కుమారుపై నుంచి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించి కేసు నమోదు చేసారు.సమాచారం అందుకున్న యువకుడు,తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి వెళ్ళి కుమారుడు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.పనికి వెళ్తున్నానని ఇప్పుడే కదరా ఇంటి నుంచి వచ్చావు ఇంతలో ఇంత ఘోరం జరిగిందా,ఓరి దేవుడా ఎందుకుమాకుఇంత కడుపుకోత మిగిల్చావంటూ తల్లిదండ్రులు గుండెవిసేలా రోదించారు.దీనిపై బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ రోడ్లు సక్రమంగా లేనందునే తరచూ ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశాడు.ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా గ్రామీణ రోడ్లు మాత్రం బాగుపడడంచలేదని,దీంతో ఎంతోమంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, పాలకులపై,అధికారులపై మండిపడ్డారు.ఇప్పటికైనా పాలకులు,అధికారులు స్పందించి రోడ్లు మరమ్మత్తు చేయాలని బీఎస్పీ నాయకులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## చౌక దుకాణాన్ని పరిశీలించిన ఆర్డీవో

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని దేవపట్ల 24వ చౌక దుకాణాన్ని ఆర్డీవో శ్రీనివాసులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రజలకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ సక్రమంగా జరుగు తుందో లేదో తెలుసుకొన్నారు.ఈపాస్ మిషన్ లో స్టాక్ వివరాలను పరిశీలించారు. ప్రతినెల 60 సంవత్సరాలుపైబడిన వృద్ధులకు ఇంటి వద్ద సరుకులు అందించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాసులు నాయక్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బస్సు కింద పడి యువకుడు మృతి

– గుంతల రోడ్డే ప్రమాదానికి కారణమని బీఎస్పీ ఆరోపణ – ఇప్పటికైనా రోడ్లకు మరమ్మత్తులు చేయాలని వినతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అతుకుల,గతుకుల రోడ్డులో ద్విచక్ర వాహనంలో పయనించిన ఓ యువకుడు ప్రమాదం బారిన పడి బస్సు కిందపడి మృతి చెందాడు.ఈ దుర్ఘటన బుధవారం మదనపల్లి మండల పరిధిలో జరిగింది.తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు నిమ్మనపల్లి మండలం, తవళం పంచాయతీ, కుమ్మరపల్లెకుచెందినచంద్రశేఖర్ రెడ్డి,రెడ్డిరాణి దంపతుల కుమారుడు రంజిత్ కుమార్ (19) ఇంటర్ వరకు చదివి,ప్రస్తుతం మదనపల్లిలో ఫోటో స్టూడియోలో పనులు నేర్చుకుంటున్నాడు.ఈ క్రమంలో బుధవారం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు బయలు దేరాడు.మార్గమధ్యంలోని వశిష్ట స్కూల్ వద్ద ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును అధికమించే క్రమంలో రోడ్డుపై పడిన గుంతలు,రోడ్డు కోసుకు పోవడం కారణంగా అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో వెనకే వస్తున్న బస్సు రంజిత్ కుమారుపై నుంచి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించి కేసు నమోదు చేసారు. సమాచారం అందుకున్న యువకుడు,తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి వెళ్ళి కుమారుడు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.పనికి వెళుతున్నానని ఇప్పుడే కదరా ఇంటి నుంచి వచ్చావు ఇంతలో ఇంత ఘోరం జరిగిందా,ఓరి దేవుడా ఎందుకు మాకు ఇంత కడుపుకోత మిగిల్చావంటూ తల్లిదండ్రులు గుండెవిసేలా రోదించారు.దీనిపై బహుజనయువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ రోడ్లు సక్రమంగా లేనందునే తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనిఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా గ్రామీణ రోడ్లు మాత్రం బాగుపడడం చలేదని, దీంతో ఎంతోమంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, పాలకులపై ,అధికారులపైమండిపడ్డారు.ఇప్పటికైనాపాలకులు, అధికారులుస్పందించిరోడ్లు మరమ్మత్తు చేయాలని బీఎస్పీనాయకులతోపాటుగ్రామస్తులు కోరుతున్నారు.



# రామాంజులు మృతికి సర్పంచ్ పసుపులేటి చలపతి సంతాపం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని పొన్నేటిపాలెం పంచాయతీ,పనసమాకులపల్లె గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ (రాజు) తండ్రి,ఆర్.రామాంజులు(68)గుండెపోటుతోమృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కురవంక గ్రామపంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.సర్పంచిగా తన గెలుపుకు కృషి చేశారని గుర్తుచేసుకున్నారు.వారికుటుంబసభ్యులుతనకోసంఎంతోపాటు పడ్డారన్నారు.ఆయన మృతి చెందడంచాలా బాధాకరమని విచారంవ్యక్తం చేశారు. ఇటు వంటిసమయంలోనేదైర్యంగాఉండాలనిసూచించారు.అండగా ఉంటామని భరోసాకల్పించారు.ఆయనతోపాటుచిరు,శ్రీధర్,చిప్పిలిహరి ఉన్నారు.

# పి.ఆర్ మనోహరుకి పూర్తిస్థాయి కమిషనరుగా పదోన్నతి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** గతంలో తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోటనగర పంచాయతీ తాత్కాలిక కమిషనరుగా విధులు నిర్వహించిన పి.ఆర్ మనోహరుకి పూర్తిస్థాయి కమిషనరుగాపదోన్నతిలభిం చింది.ఈ మేరకు ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేసి ప్రజా సమస్యలకు పరిష్కారానికి ఆయన విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరుగా, మదనపల్లి, పుంగనూరు మున్సిపాలిటీలలో మేనేజరుగా పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు మనోహర్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.